బొడ్డు వినయ్‌కుమార్‌కు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగం బొడ్డు వినయ్‌కుమార్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ రవీంద్రనాథ్ కె. మూర్తి పర్యవేక్షణలో 'సర్టెయిన్ ఫ్యాక్టర్స్ రిలేటెడ్ టు స్టూడెంట్ ఎంగేజ్‌మెంట్, ఏ స్టడీ అమాంగ్ సీనియర్ సెకెండరీ స్కూల్ స్టూడెంట్స్' అంశంపై పరిశోధన పూర్తి చేసి వినయ్‌కుమార్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

నిధులు కేటాయించండి

ఉప్పల్, జనవరి 27: అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను శనివారం కలిశారు. కేటాయించాల్సిన నిధులపై వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు 14 ఏండ్లు

కంటోన్మెంట్, జనవరి 27 : కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి కంటోన్మెంట్ పారిశుధ్య కార్మికులకు స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి ఆనాడు పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఖచ్చితంగా పెట్టి తీరుతామన్న సంకల్పంతో ఉద్యమకారులు వీరారెడ్డి, ప్రభు దాస్, ప్రభు గుప్తా, సుకుమార్, ప్రభుగౌడ్‌లు చెప్పడంతో వెంటనే విగ్రహం ఎర్పాటు చేశానని.. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో షకీబ్, సిరాజ్, అజిత్, వర, పవన్, చోటు, మౌలా, గణేశ్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కంటోన్మెంట్ బోర్డు సభ్యులు , ఉద్యమకారులు

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు: ఏసీపీ

బోయిన్‌పల్లి భారతీయ ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న ఏసీపీ రామలింగరాజు

కంటోన్మెంట్, జనవరి 27: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని బేగంపేట్ ఏసీపీ రామలింగరాజు సూచించారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు, ఆరో వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి భారతీయ ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు తమ ఇండ్ల ఎదుట, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాణి మా గైడెన్ లా జయంతి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: బ్రిటీష్ సైన్యంతో పోరాడిన మొదటి ఆదివాసి మహిళ, వీరనారి రాణి మా గైడెన్ లా జయంతిని ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ), ఆదివాసీ విద్యార్థి ఫోరం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు, ఏఎస్ యూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సాగబోయిన పాపారావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. 1915లో జన్మించిన ఆమె బాల్యం నుంచే స్వాతంత్ర్య భావాలను పునికిపుచ్చుకుని.. 17 ఏళ్లలోనే ఉద్యమ నాయకత్వాన్ని చేపట్టారన్నారు. ఆమెకు బ్రిటీష్ సర్కారు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా, 15 ఏళ్ల పాటు చెరసాలలోనే గడిచిందని చెప్పారు. 1966లో అజ్ఞాతం వీడి గిరిజన తెగల సంక్షేమం కోసం పనిచేశారని వివరించారు. ఆమె సేవలకుగాను 1982లో పద్మభూషణ్‌తో ప్రభుత్వం సన్మానించిందని తెలిపారు. ఆమె శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం నాణేన్ని విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కల్తీ వెంకన్న, బొచ్చు నరేశ్, మడవి అజయ్ పాల్గొన్నారు.

రాణి మా గైడెన్ లా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వ్యాధుల నివారణకు సమగ్ర విధానం అవసరం

అమీర్‌పేట్, జనవరి 27 : కరోనా నేపథ్యంలో వచ్చే సవాళ్లతో భారతదేశం మళ్లీ పోరాడుతున్నందున.. వాటి నివారణ, చికిత్సలకు సమర్థవంతమైన వ్యూహాలను అన్వేషించడం కీలకమని వైద్య నిపుణులు, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ దిలీప్ గుడే పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పలు అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రత్యేక పర్యవేక్షణ అవసరమన్నారు. వారికి నిర్ణీత సమయాల్లో ఆరోగ్య పరీక్షలతో పాటు సత్వర వైద్య సంరక్షణలో ఉండేలా చూడడం వల్ల వ్యాధి తీవ్రమైనా.. ప్రతికూలత పరిస్థితులను నివారించే వీలుకలుగుతుందన్నారు.

సీఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ శేఖర్,అకాడమీ ప్రతినిధులు

బొల్లారం,జనవరి 27: యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరిలో సీఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రధాన కార్యదర్శి మైఖేల్ అబ్రహం మాట్లాడుతూ..రెండో పోటీల్లో అబ్బాస్ యూనియన్ హైదరాబాద్, వల్లపూర్ నగర్ జట్లు తలపడనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోశాధికారి రేమండ్ హరవుడ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

సికింద్రాబాద్, జనవరి 27: సీతాఫల్‌మండి డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక కార్పొరేటర్ హేమ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె..లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఉన్న ముషీరాబాద్ మండల కార్యాలయంలో తాశీల్దార్ వెంకట లక్ష్మిని కలిశారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై తాసీల్దార్‌తో చర్చించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేయించాలని, అందులో స్పోర్ట్స్ కాంప్లెక్స్, విద్యార్థులకు ఉపయోగపడేలా లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. అలాగే కల్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు త్వరగా చెక్కులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రసాద్, కన్నా, తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ తాసీల్దార్‌తో సమావేశమైన సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

బేగంపేట్ జనవరి 27: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలు ఎంతోగానో ఉపయోగపడతాయని ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. శనివారం బేగంపేట్‌లోని గీతాంజలి పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు నమూనాలను పరిశీలించారు. ప్రధానంగా విద్యార్థులు యానిమేషన్, ఏరో డైనమిక్స్, ఏవియేషన్ స్టీమ్, తదితర ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల మేధస్సు, నైపుణ్యం తనను ఎంతో ఆకట్టుకుందని జయేష్‌రంజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గీతారాణి, ప్రిన్సిపాల్ మాయా సుకుమారన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న ఐటీ కార్యదర్శి జయేష్‌రంజన్

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో వైద్యులు, నిర్వాహకులు

మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

బన్సీలాల్‌పేట్, జనవరి 27 : మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే చికిత్స సులువు అవుతుందని వైద్యులు సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ అభ్యుదయ్, రెయిన్‌బో ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బన్సీలాల్‌పేట్‌లోని చాచా నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, రిపోర్ట్‌లను అందించి, చికిత్స పద్ధతులను తెలిపారు. ఈ శిబిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ అభ్యుదయ్ అధ్యక్షుడు రాము, కార్యదర్శి శరత్, పద్మజ, రెయిన్‌బో ఫౌండేషన్ ప్రతినిధులు ఆరోహన్, క్రాంతికిరణ్, సుజాత, డానియెల్, సంధ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత..

వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్రికెట్ క్రీడా మైదానంలో పాస్టర్ బిల్లా బాంగ్ ఇంటర్నేషనల్ హైస్కూల్ వార్షిక క్రీడోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ సునీత రాణి, కరస్పాండెంట్ మహేశ్వర్‌రెడ్డిల పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు పరుగు పందెం, డ్రిల్ స్కిప్పింగ్, తదితర పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.

- మారేడ్‌పల్లి, జనవరి 27

బహుజనులు చైతన్యవంతులు కావాలి

అడ్డగుట్ట, జనవరి 27 : బహుజనులు అన్నిరంగాల్లో చైతన్యవంతులై అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని బంధు సొసైటీ సభ్యులు విక్కుర్తి పోచయ్య అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బంధు సొసైటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ భరత్‌భూషణ్, బంధు సొసైటీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పల్లె వీరస్వామిలు .. కొనేండ్లుగా బహుజనుల కోసం పోరాటం చేస్తూ .. వారిని చైతన్యపరచడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న పోచయ్యను సన్మానించి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పోచయ్య మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి బంధుసొసైటీ వారు అవార్డును అందించడం ఎంతో ఆనందంగా ఉందని, రానున్నకాలంలో బహుజనుల కోసం మరిన్ని సేవలు చేస్తానని ఆయన తెలిపారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న పోచయ్య

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా సాయి మధుకర్

సికింద్రాబాద్, జనవరి27: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా సాయి మధుకర్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చెర్మన్ ప్రీతం నియామకపత్రాన్ని సాయిమధుకర్‌కు అందజేశారు. శనివారం సీతాఫల్‌మండిలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో 2004 నుంచి విద్యార్థి విభాగం, స్టేట్ యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన తనకు మరోసారి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూస్తానని ఈ సందర్భంగా సాయి మధుకర్ పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వెంగళరావునగర్,జనవరి 27: మహిళలు సంపూర్ణంగా అభివృద్ధి సాధించాలంటే భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల పై సమగ్ర అవగాహన అవసరమని హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద సూచించారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో శ్రీ సత్యసాయి ఆర్గనైజేషన్స్ హైదరాబాద్ శాఖ అధ్యర్యంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థినుల కోసం ఎవేకింగ్ ద యూత్ విథిన్ పేరిట ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థల హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు మల్లేశ్వర రావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా సూరపల్లి నంద, ఐఏఎస్ అధికారిని ఉదయలక్ష్మి, సత్యసాయి ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ హైయ్యర్ లర్నింగ్ స్టేట్ ఇన్‌చార్జి మాధవి లత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశంలో సగం అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని చెబుతున్నప్పటికీ ఇంకా వివక్ష కొనసాగుతుందన్నారు. సొంత కుటుంబం నుంచి వివక్షకు గురవుతున్న మహిళలు పనిచేసే చోటా మరింత ఇబ్బందులుకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి మహిళా తన హక్కులు బాధ్యతలను తెలుసుకోవడం ద్వారా అవకాశాలను చేజిక్కించుకోవడంతో పాటు సమాచానికి ఆదర్శంగా నిలవవచ్చునని అన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత ఆశయాలను నిర్దేశించుకుని వాటి సహకారం కోసం ఇష్టంగా శ్రమించాలని సూచించారు.

ప్రొఫెసర్ కోదండరాంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రొఫెసర్లు

శుభాకాంక్షలు ..

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను శనివారం పలువురు ప్రొఫెసర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తార్నాకలోని కోదండరాం నివాసానికి వచ్చిన వారు ఆయనతో విద్యారంగంలో రావాల్సిన వివిధ సంస్కరణల గురించి చర్చించినట్లు తెలిసింది.

కోదండరాంను కలిసిన వారిలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ చైర్మన్, ప్రొఫెసర్ వెంకటరమణ, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేశం ఉన్నారు.

సన్మానం..

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం సన్మానించారు. కోదండరాంను తార్నాకలోని ఆయన నివాసంలో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, డాక్టర్ మౌలాలి, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ జీవన్, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ ఆనంద్, డాక్టర్ సైదులు, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ మహేశ్, డాక్టర్ శివ పాల్గొన్నారు.

నిమ్స్‌లో శిక్షణ పొందితే ఉన్నత అవకాశాలు

ఖైరతాబాద్, జనవరి 27 : నిమ్స్‌లో శిక్షణ పొందితే ఉన్నత అవకాశాలు లభిస్తాయని డైరెక్టర్, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్ వైద్య విద్యా డిగ్రీ అనుబంధ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన బీరప్ప మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి అత్యుత్తమ, నాణ్యమైన వైద్యానికి నిమ్స్ పెట్టింది పేరని, ఈ వైద్య కళాశాలలో సీటు రావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ సాయిసతీశ్, నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి, మాజీ సీఎం ఓఎస్‌డీ డాక్టర్ గంగాధర్ , నిజాం వైద్య విద్యాశాల డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శాంతివీర్, కళాశాల ప్రిన్సిపాల్ శీరందాస్ శ్రీనివాస్, భరత్ భూషణ్, శ్రీనివాస్, దామోదర నాయుడు పాల్గొన్నారు.

వైద్యపరీక్షల కోసం తీసుకొచ్చిన నిందితుడు పరార్

అడ్డగుట్ట, జనవరి 27 : వైద్యపరీక్షల నిమిత్తం ఓ నిందితుడిని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తీసుకురాగా... అతను పోలీసుల కళ్లుగప్పి ఉడాయించాడు. పోలీసుల కథనం ప్రకారం... ఫలక్‌నుమా ప్రాంతంలోని జహానుమాకు చెందిన మహ్మద్ అమర్ అలీ ఓ యాప్ ద్వారా కారును అద్దెకు తీసుకున్నాడు. అయితే శుక్రవారం మద్యం మత్తులో ఉన్న అతను పంజాగుట్ట ప్రాంతంలో కారు అదుపుతప్పి పలువురి పైకి వెళ్లింది. దీంతో స్థానికులు అతన్ని పట్టుకొని చితకబాది.. పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. గాయాలపాలైన అమర్ అలీని పోలీసులు అదేరోజు రాత్రి 11 గంటల ప్రాంతంలో గాంధీఆసుపత్రికి వైద్యపరీక్షల కోసం తీసుకెళ్లారు. అయితే.. అక్కడ వైద్యపరీక్షలు చేయించుకుంటూ ..పోలీసులు వైద్యులతో మాట్లాడుతున్న సందర్భాన్ని అదనుగా భావించిన అమర్‌అలీ అక్కడి నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు జరిగిన సంఘటనపై గాంధీఆసుపత్రిలోని చిలకలగూడ ఔట్‌పోస్టులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతన్ని గాలించేందుకు బృందాలను ఏర్పాటు చేశారు.

ఉప్పల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

డాబాగార్డెన్స్ నాలాకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన షట్టర్లను తొలగించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఎల్లారెడ్డిగూడ గ్రామ సేవా సంఘం ప్రతినిధులు

చర్లపల్లి, జనవరి 27: నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో శివనగర్ సంక్షేమ సంఘం నూతన భవనాన్ని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా శివనగర్ కాలనీలలో రహదారుల నిర్మాణం, తాగునీటి, డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అధికారులకు అదేశాలు జారీ చేశారు. డివిజన్‌లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్, చక్రీపురంలోని చక్రీ విద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌ను కార్పొరేటర్ శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

పార్టీని బలోపేతం చేయాలి

ఉప్పల్ : పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా ఉప్పల్ డివిజన్ నేతలతో సమావేశమై మాట్లాడారు. ఉప్పల్ డివిజన్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టిని అందించడంపై అభినందించారు. ఇదేస్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లోను సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పి.జితేందర్‌రెడ్డి, వీరేశ్, వెంకటేష్, భరత్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కాప్రా : కాప్రా డివిజన్ గోపాల్‌రెడ్డినగర్‌లో స్థానిక వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం

కాప్రాడివిజన్ ఎల్లారెడ్డిగూడ సమీపంలో డాబా గార్డెన్స్ బ్రిడ్జి వద్ద నాలాకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన షట్టర్లపై చర్యలు తీసుకోవాలని, వీటిని తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని ఎల్లారెడ్డిగూడ గ్రామసేవా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈమేరకు ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం ఇచ్చారు.

విద్యుత్ బిల్లు సమస్యలు తీర్చండి

కాప్రా / చర్లపల్లి: ఏఎస్‌రావు నగర్ డివిజన్ మ్యాపుల్ హోమ్స్ కాలనీలో వీధి దీపాల విద్యుత్ బిల్లు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు కాలనీ ప్రతినిధులు తెలిపారు.

IN THE COURT OF I ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD

G.W.O.P.No. 1 of 2024

Between:
Depally Dasharath,
S/o Late D.Ramaiah, Aged 66 years,
Occupation:Pvt.Employee.
R/o Plot No.40, Durga Vihar Colony,
Trimulgherry, Secunderabad.
...Petitioner

V/s

All Concerned ....Respondents

In the matter of seeking appointment as guardian to the minors person and Property

To whomsoever concerned

Take notice that the petitioner above named has filed an application under section 8(1) of the Guardians and Wards Act, 1890 seeking appointment as guardian to the minors person (i.e.,Gudla Sai Priyanka) and property shown in the schedule below. Any person having any objection may do so in the above mentioned O.P. The O.P. stands posted to 4-3-2024

This notice is by the order of the hon'ble court.

Schedule

Pensionary and death benefits of Late Gudla Narender of The A.P.Janatha Cooperative Urban Bank Ltd., Minerva Complex basement, S.D.Road, Secunderabad.

Date: 25-1-2024
Secunderabad

Sd/- R.Ranganathan
Advocate
Ph: 9394726203
Counsel for the Petitioner